సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023



సీసీఎఫ్ జలపాతం సందర్శన
మోతుగూడెం: పొల్లూరు జలపాతాన్ని రాజ మహేంద్రవరం అటవీ సంరక్షణ అధికారి ఎస్.శరవణన్ శనివారం సందర్శించారు.



మెము రైళ్ల పునరుద్ధరణ 8లో
విశాఖ: రాజమండ్రి–విశాఖ, విశాఖ–విజయ నగరం, విశాఖ–పలాస సాధారణ మెము రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు రైల్వేశాఖ తెలిపింది.



అబ్బుర పరుస్తున్న అంజీర్
రాజవొమ్మంగి : బడదనాంపల్లిలో శేషగిరి అనే రైతు వేసిన అంజీర్ చెట్టు అబ్బుర పరుస్తోంది.ఈ చెట్లు మర్రి చెట్టు మాదిరిగా పండ్లు కాస్తాయి.

న్యూస్‌రీల్

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

అడ్డతీగల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థతో పాటు శిక్షణ విభాగం సహకారంతో అసిస్టెంట్ బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్ష ణ,ఉపాధి అవకాశాలు పొందడానికి అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.రో హిణి శనివారం తెలిపారు. నియోజకవర్గ కేం ద్రమైన రంపచోడవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ శిక్షణ నిర్వహిస్తామన్నారు. 90 రోజుల పాటు శిక్షణ ఇస్తుంటుందని, కనీస విద్యార్హత 10వ తరగతి గల మహిళలు శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు. శిక్షణ పొం దగోరే మహిళలు మరిన్ని వివరాల కోసం 63015 34435, 62816 18037 అనే ఫోన్ నం బర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

11న జాతీయ మెగా లోక్ అదాలత్



మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఉమాదేవి

పాడేరు రూరల్ : స్థానిక ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈనెల 11న జాతీయ మెగా లోక్ అదా లత్ నిర్వహించనున్నట్లు స్థానిక మేజిస్ట్రేట్ కోర్టు ఇన్‌చార్జి జడ్జి డి.ఉమాదేవి తెలిపారు. స్థానిక కోర్టు పరిధిలోని పాడేరు, ముంచంగి పుట్టు, హుకుంపేట, పెదబయలు, జి.మాడు గుల మండలాలకు చెందిన న్యాయవాదులు, పోలీసులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లా డుతూ దీర్ఘకాలంగా పరిష్కారం కానీ కేసులను ఇరువర్గాలు రాజీ కుదుర్చుకుని ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచిం చారు.

ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమా వేశంలో పాడేరు, హుకుంపేట ఎస్‌ఐలు లక్ష్మణ్, సతీష్, న్యాయవాదులు తమర్బ ప్రసా ద్‌నాయుడు, జి.వెంకటరమణ, జి.నాగేషు, యు.సింహాచలం, ఎస్.మోహన్‌కృష్ణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ పరిధిలో సీజీఆర్ఎఫ్ సదస్సులు

వివరాలు వెల్లడించిన సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ సత్యనారాయణ

సాక్షి, విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు సర్కి ళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్‌పర్సన్, విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ వెల్లడించారు. ఈ నెల 6న జోన్–2 డివిజన్ విశాఖపట్నం పరిధిలోనూ, 7న రాజమహేంద్రవరంలోని అమలాపురం డివిజన్‌లో, 9న ఏలూరు, 15న శ్రీకాకుళంలోని పాలకొండడివిజన్, 17న విజయనగరం జిల్లా భోగాపురం సబ్‌డివిజన్ కార్యాలయాల్లో సద స్సులు జరుగుతాయన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సద స్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుత గ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై సీజీఆర్ఎఫ్ కమిటీకి ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అదేవిధంగా సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాల యానికి వచ్చి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సద స్సుల్లో చైర్‌పర్సన్ బి.సత్యనారాయణతో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.హరిబాబు, పి.శ్రీనివాస్, డా. రాయసం సురేంద్రకుమార్ పాల్గొననున్నారు.

హైబ్రిడ్ జీడిమామిడి.. అదుర్స్

- ఏజెన్సీలో విరగకాస్తున్న సరికొత్త వంగడం
- సాధారణ రకాల కంటే 15 రోజుల ముందుగానే కాపు
- పాత తోటల్లో ఆధునిక వంగడాలు నాటడం ద్వారా అధిక దిగుబడులు
- ఎకరాకు 40 కిలోల దిగుబడి రాని స్థానంలో 480 కిలోలు సాధిస్తున్న రైతు కృష్ణవర్మ
- రంపచోడవరం డివిజన్‌లో 600 ఎకరాల్లో హైబ్రిడ్ జీడి మామిడి సాగు



రాజవొమ్మంగి: జీడిమామిడి సాగులో రైతు లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఎకరాకు అర కాటా (కాటాకు 80 కిలోలు) దిగుబడి కూడా రాని తోటలను తొలగించి ఆధునిక రకాలైన హైబ్రిడ్ అంట్లు నాటుతున్నారు.ఈ హైబ్రిడ్ తోటలు ఎకరాకు 6 నుంచి 8 కాటాల దిగుబడి ఇస్తున్నాయి. ఈ తరహాలోనే రాజ వొమ్మంగికి చెందిన రిటైర్డ్ టీచర్ కాకర్లపూడి కృష్ణవర్మ తన మూడు ఎకరాల్లో బీపీపీ–8, బీపీపీ–9, బీపీపీ–10, వీఆర్‌ఐ–3, 4 అంటు ల మొక్కలు నాటారు. అవి 3 నుంచి 5 సం వత్సరాలకే గుత్తుగుత్తులుగా కాపు కాస్తూ కనువిందు చేస్తున్నాయి. సాధారణ జీడిమా మిడి రకాల కంటే హైబ్రిడ్ రకాలు పది రోజుల ముందుగానే కాపునకు వస్తున్నాయి. కృష్ణవర్మ నాటిన జీడిమామిడి తోటలో బీపీపీ–10 రకం జీడిమామిడి చెట్లు ఇప్పటికే కాపు మొదలు పెట్టాయి. ఎటుచూసినా అం దమైన ఊదా రంగులో గుత్తులు గుత్తులుగా విరగకాసిన లేత జీడిమామిడి గింజలను చూసి చుట్టు పక్కల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొండవాలు ప్రాంతంలోని గరప నేల కావడంతో మొక్కల మొదళ్లలో నీరు పోస్తున్నారు. ఇందు కోసం ఆయన తోట మధ్యలో చెరువు, ఒక చేతి పంపు, బోరుబావి తవ్వించారు. తెగుళ్లు, కీటకాల బారిన పడ కుండా తోటను నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఆయన కృషికి ఫలితంగా ఇప్పుడు ఏ మొక్కను చూసినా పూలు, పిందెలతో నిండు గా కనిపిస్తోంది. గతంలో ఈ తోటలో కాపు కాయని మొక్కలే అధికంగా ఉండేవాని, ఒక్కొక్కటిగాతొలగిస్తూ వాటిస్థానంలో హైబ్రిడ్ అంట్లు, మొక్కలు నాటినట్టు కృష్ణ వర్మ తెలిపారు.

ఈ మొక్కలను తాను బాపట్ల వైఎస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం పరిధిలోని జీడిమామిడి పరిశోధన శాస్త్రవేత్తలను సంప్ర దించి అక్కడే కొనుగోలు చేశానన్నారు. మరి కొన్ని మొక్కలను రంపచోడవరం కృషి విజ్ఞాన కేంద్రంలో తీసుకున్నట్టు తెలిపారు. కొత్తగా నాటిన మొక్కలు ఐదేళ్లకే ఏపుగా పెరిగి గుత్తులు గుత్తులుగా కాపు కాస్తున్నా యన్నారు. అంతకు ముందు కూడా ఇదే విధంగా మొక్కలు నాటానని, వా టి నుంచి ఎకరాకు 6 బస్తాలు(480 కిలోలు) దిగుబడి ఆశిస్తున్నానన్నారు. కృష్ణవర్మ తోట ను చూసిన చుట్టుపక్కల రైతులు ఆ విత్తనాల నే ఎంచుకొని తమ తోటల్లో కూడా నాటడం విశేషం.

36 వేల ఎకరాల్లో జీడిమామిడి

రంపచోడవరం డివిజన్‌లో 36,311 ఎకరాల్లో జీడిమామిడి తోటలు ఉన్నాయి. ఇందులో మూడింట ఒక వంతు మాత్రమే కొత్తగా పెం చుతున్న తోటలు ఉన్నాయి. చాలా తోటలు ముదిరి పోయి కాపుకాయని దశకు చేరాయి. దీంతో దిగుబడి తగ్గుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో, ప్రభుత్వం ద్వారా పలు హైబ్రిడ్ అంట్లు, మొక్కలు రైతులకు అందుబాటు లోకి వచ్చాయి. ముదిరిపోయిన చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటుకోవాలి. ఎకరాకు వంద మొక్కలు వరకు నాటుకోవచ్చు.



జీడి తోట

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



ఈ సీజన్‌లో కొమ్మలు చిగుర్లు వేస్తాయి. అదే సమయంలో పాము పొడ తెగులు, ఆకుముడత వస్తాయి. కాండం తొలుచు పురుగు కూడా ఈ సీజన్‌లో మొక్కలను ఆశిస్తాయి. నివారణకు మోనోక్రో టోఫాస్ 1.6 ఎంఎల్ ఒక లీటరు నీటితో కలిపి మొక్క పూర్తిగా తడి సేలా పిచికారీ చేసుకోవాలి. విపరీతంగా కురుస్తున్న మంచు వల్ల పూత మాడిపోతూ ఉంటే క్లోరిఫైరిఫాస్ 2 ఎంఎల్, కార్బండిజమ్ పొడి మందు ఒక గ్రాము ఒక లీటరు నీటిలో కలిపి తోట మొత్తం తడిచేలా స్ప్రే చేయాలి. మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే రైతును రాజు చేసే పంటల్లో జీడిమామిడికి మించింది మరొకటి లేదు.

– ఎస్. రమేష్, హార్టీకల్చర్ ఆఫీసర్, రంపచోడవరం

15 మంది టీచర్లకు షోకాజ్ నోటీసులు



కొయ్యూరులో విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో రమేష్

కొయ్యూరు: స్థానిక ప్రభుత్వోన్నత, మంప సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 15 మం ది ఉపాధ్యాయులకు డీఈవో పి.రమేష్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆయన శనివారం ఆయా పాఠశాలలను సందర్శించారు. మొదట కొయ్యూరు ప్రభుత్వో న్నత పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థుల నోట్సు పుస్తకాలను పరిశీలిం చారు. వాటిలో తప్పులు ఉండడం, వాటిని ఉపాధ్యాయులు సరిచేయకపోవడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు. గణితం, తెలుగు సబ్జెక్ట్‌లకు సంబంధించి విద్యా ర్థులను పలు ప్రశ్నలు అడిగారు. సరిగా సమాధానాలు చెప్పకపోవడంతో అసం తృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌ఎంతో సహా ఉపాధ్యాయులందరికీ షోకాజ్ నోటీ సులు జారీ చేశారు. అనంతరం మంప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.అక్కడ కూడా పలు లోపాలు బయటపడడంతో ఉపాధ్యాయు లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.అంతకు ముందు ఆయన కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించారు.

ట్యాబ్‌ల వినియోగంపై దృష్టి

ప్రభుత్వం ఇటీవల 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌ల వినియోగంపై దృ ష్టి సారించినట్లు డీఈవో విలేకరులకు తెలిపారు. వాటి ద్వారా బోధన జరగాలని చెప్పారు. లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లాలో 70 మంది ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. నాడు–నేడుకు సంబంధించి ఈ వారంలో నిధులు విడుదల అవుతాయన్నారు. అనంతరం ఆయన మంప,రాజేంద్రపాలెంలలో అల్లూరి పార్కులను సందర్శించారు.ఆయన వెంట ఎంఈవో బోడంనాయుడు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కీలక సంస్కరణలు




సదస్సులో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- 22ఏ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తాం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు
- విశాఖలో ప్రాంతీయ రెవెన్యూ అధికారుల సదస్సు


కొమ్మాది(విశాఖపట్నం): రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రాంతీయ రెవెన్యూ అధి కారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. విశాఖ రుషికొండలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో శనివారం ఉత్తరాంధ్ర జిల్లాల రెవెన్యూ అధికారుల సదస్సును మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రెవెన్యూ సమస్యలు, ఇతర విషయాలు చర్చించేందుకు ఇప్పటికే తిరుపతి, విజయవాడలో ఈ తరహా సద స్సులు నిర్వహించామన్నారు. ఆయా జిల్లాల్లో నిర్వ హిస్తున్న భూ రీసర్వేను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ నిబద్ధ తతో వ్యవహరించి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను సాధిం చాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భూమి ప్రధాన వన రన్నారు. ఒకప్పుడు వ్యవసాయానికి అనుగుణం గానే భూమి అనే మాట ఉండేదని.. క్రమ క్రమంగా రాష్ట్రం, దేశంలో సర్వతోముఖాభివద్ధికి ఉపయోగ పడే ప్రధాన వనరుగా మారిందన్నారు. అలాంటి భూమిని యజమాన్యం చేస్తున్న రెవెన్యూ శాఖ.. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని సంస్కరణలు చేపడుతోందని వివరిం చారు. భూమి వినియోగం పెరిగితే రాష్ట్ర జీడీపీకి దోహదపడుతుందన్నారు. రెవెన్యూ కేసులను ఆన్‌లై న్‌లో హైకోర్టు పరిష్కరిస్తోందన్నారు. 22ఏ భూము లకు సంబంధించిన వివాదాలు, సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని మంత్రి ధర్మాన స్పష్టం చేశారు. విశాఖ జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సీసీఎల్‌ఏ కమిషనర్ సాయిప్రసాద్, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ బి.రామకృష్ణ, సీసీఎల్‌ఏ అదనపు కమిషనర్ ఇంతి యాజ్‌తో పాటు విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరిసీతారామరాజు జిల్లా, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, డీఆ ర్వోలు, తహసీల్దార్లు ఇతర సీనియర్ రెవెన్యూ అధి కారులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభోత్సవానికి ముందు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలకు మంత్రి ధర్మాన హాజరయ్యారు. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి వివిధ ఫొటోలకు సంబం ధించిన అంశాల గురించి మంత్రికి వివరించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ మరణించిన కుటుంబస భ్యుల్లో 135 మందికి కారుణ్య నియామక పత్రాలను మంత్రి చేతులమీదుగా అందించారు.

చిన్నికుమారి అవుట్.. చిరంజీవరావు ఇన్.!

- టీడీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని మార్చేసిన చంద్రబాబు
- డబ్బులు లేవన్న కారణంతో బీసీ మహిళ చిన్నికుమారి లక్ష్మికి షాక్
- అన్ని సామాజికవర్గాల నేతలు చేతులెత్తేయడంతో ఆదరాబాదరాగా తొలుత ప్రకటన
- డబ్బులు లేనివారికి టికెట్ ఎందుకిచ్చారంటూ నేతలపై చంద్రబాబు ఆగ్రహం
- డా.చిరంజీవరావును అభ్యర్థిగా ప్రకటించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



చిన్ని కుమారి లక్ష్మి



చిరంజీవి రావు

సాక్షి, విశాఖపట్నం : నమ్ముకున్న వాళ్లను నట్టేట ముంచడం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని మరోమారు నిరూపిత మైంది. ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న మహిళా నేతకు మధ్యలోనే వెన్ను పోటు పొడిచి.. వేరే వ్యక్తికి టికెట్ ఖరారు చేయడం జిల్లా టీడీపీ నాయకులను సైతం విస్మయానికి గురి చేసింది. టికెట్ కేటాయించిన మూడు నెలలకే అభ్య ర్థిని మార్చేశారు. ఆదరాబాదరాగా తొలుత అభ్య ర్థిని ప్రకటన చేసి.. డబ్బులు లేవన్న కారణంతో ఆమెకు మొండిచెయ్యి చూపించారు. మహిళలకు పార్టీలో గౌరవం లేదంటూ ఇటీవలే ఆ పార్టీలో ఉన్న మహిళా నేతలు బాహాటంగా చెప్పిన విషయాలు.. తాజా నిర్ణయంతో మరోసారి నిరూపితమైంది. బీసీ మహిళకు షాక్ ఇచ్చి సామాజిక వర్గ ప్రాతిపదికపై ఎంపిక చేశారు.

మార్చిలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ సందడి మొదలైంది. పార్టీ పూర్తిగా పట్టుకోల్పోతున్న నేప థ్యంలో ఎన్ని కుయుక్తులైనా పన్ని.. విజయం సాధిం చాలని చంద్రబాబు నానా యాతన పడుతున్నారు. ఎమ్మెల్సీ టికెట్ ఎవరికి ఇవ్వాలన్న అంశంపై సుదీర్ఘ మంతనాలు, సదస్సులు నిర్వహించిన టీడీపీ.. మూడు నెలల క్రితం మహిళా నేతకు ఖరారు చేసిం ది. వాస్తవానికి అయ్యన్నపాత్రుడు కుమారుడు విజ య్‌తో పాటు మరికొందరు కీలక నేతల్లో ఎవరైనా ఒకరికి టికెట్‌ని కేటాయించాలని భావించారు. పార్టీ పరిస్థితి ఏమాత్రం బాగోలేదని, ఈ తరుణంలో ఎన్నికల్లో నిలబడి.. డబ్బులు పోగొట్టుకోలేమంటూ దాదాపు అన్ని సామాజిక వర్గాలకు చెందిన కీలక నేతలంతా తెగేసి చెప్పారు. దీంతో ద్వితీయ శ్రేణి నాయకులపై చంద్రబాబు, అచ్చెన్న, బుద్దా వెంకన్న దృష్టిసారించారు. గతంలో భీమిలి మున్సిపల్ చైర్‌ప ర్సన్‌గా వ్యవహరిస్తూ.. ప్రస్తుతం జీవీఎంసీ 2వ వార్డు కార్పొరేటర్‌గా ఉన్న గాడు చిన్నికుమారి లక్ష్మిని సంప్రదించారు. దాదాపు రూ.4 కోట్ల వరకూ ఖర్చు చేయగలమనీ.. మిగిలిన డబ్బులు పార్టీ సర్దాలని కోరడంతో టికెట్ ఖరారు చేస్తున్నట్లు బాహాటంగా ప్రకటించారు.

డబ్బులు లేవంటూ పక్కన పెట్టేశారు

ఇప్పటికే పార్టీ ఎన్నికల ఖర్చులంటూ రూ.లక్షల వరకూ సదరు అభ్యర్థి ద్వారా ఖర్చు చేయించారు. ఇటీవల టీడీపీ ముఖ్యనేతలు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కొంత మొత్తం సిద్ధం చేయాలని ఆదే శాలు జారీ చేశారు. దీంతో పార్టీ వైఖరిపై విసుగు చెందిన సదరు మహిళా అభ్యర్థి కుటుంబం.. టీడీపీ నేతల ఫోన్లు ఎత్తడం మానేశారు. డబ్బులు సర్దు బాటు చేయలేమని అధిష్టానానికి సమాచారం పం పించారు. దీనిపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కోట్లయినా పెట్టగలిగిన అభ్యర్థిని చూడాలని చెబితే.. ఇలాంటి వారిని ఎందుకు ఎం పిక చేశారంటూ పార్టీ ఎన్నికల పరిశీలకులపై మండి పడ్డారు. కోట్లు ఖర్చు చేసైనా ఎమ్మెల్సీ గెలవాల్సిం దేనని.. అలాంటి వారికి టికెట్ కేటాయించాలని ఆదేశించారు. దీంతో మరోసారి మదింపు నిర్వహిం చి రాయితీసం ప్రాంతానికి చెందిన డా.వేపాడ చిరంజీవరావును ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి అంటూ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. డబ్బులు లేకపోవడం వల్లే ఆమెను పక్కన పెట్టి నట్లు తెలుస్తోంది.

బీసీ మహిళకు షాకిచ్చిన చంద్రబాబు

టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంతో గాడు కుటుంబం షాక్‌కు గురైంది. కనీసం ఒక మాట చెప్ప కుండా.. టికెట్‌ని వేరేవాళ్లకు కేటాయించడాన్ని అవ మానకరంగా భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. టీడీపీలో మహిళలకు గౌరవం లేదన్నది మరోసారి సుస్పష్టమైందని పార్టీలోని కొం దరు నేతలు విమర్శిస్తుండటం గమనార్హం. ఇప్పటికే రూ.కోటిన్నర వరకూ ఖర్చు చేయించి.. ఇప్పుడిలా మోసం చేశారంటూ గాడు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ మహిళని పార్టీ అవమానించిందంటూ జిల్లా టీడీపీ నాయకులే చెబుతున్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అచ్చెన్నాయుడికి తప్ప ఉత్తరాంధ్రలోని ఏ ఒక్క టీడీపీ నేతకు కూడా తెలియకపోవడం విశేషం. బీసీ వర్గాలకు వెన్నుపోటు పొడిచి.. ఉన్నత వర్గాలకు టికెట్ కేటాయించడం వెనుక చోడవరం టీడీపీ సీనియర్ నేత చక్రం తిప్పినట్లు తెలుస్తోంది.

ప్రచారంలో దూసుకుపోతున్న సీతంరాజు

ఈసారి రాజకీయపక్షాలు ముందుగానే ఎన్నికలపై దృష్టిసారించాయి. వైఎస్సార్‌సీపీ ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపరిచిన అభ్యర్థిగా బ్రాహ్మణ కార్పొ రేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పేరును ప్రకటిం చింది. ఆయన ప్రతి నియోజకవర్గంలోనూ అన్ని వర్గాల ప్రతినిధులతో భేటీ అవుతూ ప్రచారం పర్వం కొనసాగిస్తూ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇక బీజేపీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్సీ మాధవ్ కొన సాగుతున్నారు. పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్(పీడీ ఎఫ్) అభ్యర్థిగా డా.కోరెడ్ల రమాప్రభ కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు.

భూ సమస్యలపై మండల మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ



విచారణ నిర్వహిస్తున్న తహసీల్దార్

రంపచోడవరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల మేజిస్ట్రేట్ కోర్టును శనివారం నిర్వహించారు. రంపచోడవరం సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు కోర్టు నిర్వహించినట్టు మండల మేజిస్ట్రేట్, తహసీల్దార్ పాదిల వెంకటేశ్వరరావుతెలిపారు. భూముల రీసర్వేలో భాగంగా రైతుల మధ్య జాయింట్ పట్టా సమస్యలు, కుటుంబాల మధ్య భూ వివాదాలపై పెదపాడు, నర సాపురం గ్రామాల నుంచి 10 కేసులు వచ్చాయని తెలి పారు. వాటి పరిష్కారం కోసం వీఆర్వో, దరఖాస్తు దారుల సమక్షంలో విచారణ నిర్వహించారు.

అసాంఘిక శక్తులపై నిఘా


శ్రమదానం చేస్తున్న ఏఎస్పీ

చింతపల్లి: ఏఎస్పీ శివ ప్రతాప్ కిశోర్ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం సీఆర్పీఎఫ్ పోలీసులు, విద్యార్థులు శ్రమదానంతో శుభ్రం చేశారు. చెత్తతోపాటు మద్యం సీసాలను తొలగించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మైదానంలోకి ప్రైవేటు వ్యక్తులు ప్రవేశించొద్దన్నారు. అసాంఘిక శక్తుల సమాచారం తెలియజేయాలన్నారు. అసిస్టెంట్ కమాండెంట్ అరుణ్‌కుమార్, ఎస్‌ఐ అరుణ్ కిరణ్, ఏఎస్‌ఐ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మెము రైళ్ల పునరుద్ధరణ

తాటిచెట్లపాలెం: కోవిడ్ కారణంగా రద్దయిన రాజమండ్రి–విశాఖపట్నం, విశాఖపట్నం–విజయనగరం, విశాఖపట్నం–పలాస సాధారణ మెము రైళ్లను ఆయా తేదీల నుంచి పునరుద్ధరిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

- రాజమండ్రి–విశాఖపట్నం (07466/07467) మెము రాజమండ్రిలో ఈనెల 14వ తేదీ నుంచి, తిరుగుప్రయాణంలో విశాఖపట్నం నుంచి ఈనెల 15వ తేదీ నుంచి పునరుద్ధరిస్తున్నారు. ఈ రైలు రాజమండ్రిలో ప్రతీ రోజు ఉదయం 9.20 గంటలకు బయల్దేరి ఆదేరోజు మధ్యాహ్నం 2.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతీరోజు విశాఖపట్నంలో సాయంత్రం 6.20 గంటలకు బయల్దేరి ఆదేరోజు రాత్రి 11.35గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది.
- విశాఖపట్నం–విజయనగరం (07468 / 07469) మెము విశాఖలో ఈనెల 14వ తేదీ నుంచి, తిరుగుప్రయాణంలో విజయనగరం నుంచి ఈనెల 15వ తేదీ నుంచి పునరుద్ధరిస్తున్నారు. ఈ మెము రైలు విశాఖలో సాయంత్రం 6.30 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 7.50 గంటలకు విజయనగరం చేరుకుంటుంది. విజయనగరంలో ప్రతీరోజు ఉదయం 6.10 గంటలకు బయల్దేరి రాత్రి 7.30 గంటలకు విశాఖ చేరుకుంటుంది.
- విశాఖపట్నం–పలాస (07470 / 07471) మెము విశాఖ నుంచి ఈనెల 15వ తేదీ నుంచి, తిరుగు ప్రయాణంలో పలాస నుంచి కూడా ఈనెల 15వ తేదీ నుంచి పునరుద్ధరిస్తున్నారు. ఈ మెము రైలు ప్రతీరోజు ఉదయం 7.50గంటటలకు బయల్దేరి అదేరోజు మధ్యాహ్నం 1 గంటకు పలాస చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో పలాసలో ప్రతీ రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరి ఆదేరోజు సాయంత్రం 5.50గంటలకు విశాఖ చేరుకుంటుంది.

ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టుపై ఉద్యమం ఉధృతం

మాజీ ఎంపీ మధు

పాడేరు రూరల్: ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో 1/70 చట్టానికి తూట్లు పొడిస్తే ఊరుకోబోమని, గ్రామ సభల అనుమతులు లేకుండా ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మాజీ ఎంపీ, సీపీఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి మధు హెచ్చరించారు. శనివారం పాడేరు వచ్చిన ఆయన స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా 97 గ్రామాలు ముంపు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణతో గిరిజనులు కూడా ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. పాడేరు ఏజెన్సీలో హైడ్రోపవర్ ప్రాజెక్టు, జీవో నంబర్ 3 రద్దు, గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాల్లో హెల్త్ అసిస్టెంట్ల తొలగింపు తదితర సమస్యలపై రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దు చేయాలి

అనంతగిరి: హైడ్రోపవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని విరమించుకోవాలని సీపీఎం మాజీ ఎంపీ పి.మధు డిమాండ్ చేశారు. పెదకోట పంచాయతీ రేగులపాలెం గ్రామాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి జిల్లాలోని హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంతో 97 గ్రామాలకు ముప్పు ఉందన్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా హైడ్రోపవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని కోరారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు అప్పలనర్స, కిల్లో సురేంద్ర, జెడ్పీటీసీ గంగరాజు, టోకూరు సర్పంచ్ మోస్య, నాగులు, కొండలరావు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మధు

7 నుంచి కోయభాష సెమినార్

చింతూరు: ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు జరిగే కోయభాష బాలసాహిత్య సెమినార్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ కోరారు. శనివారం ఆయన చింతూరులో మాట్లాడుతూ మండలంలోని రామన్నపాలెం కోయతోర్‌బాట పాఠశాలలో నాలుగు రోజులపాటు సెమినార్ నిర్వహిస్తామన్నారు. కోయభాషపై ఆసక్తి కలిగిన ఆదివాసీ మేధావులు, విద్యావేత్తలు, రచయితలు, యువత పాల్గొనాలని, ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని డీఎఫ్‌వోకు వినతి


డీఎఫ్‌వోకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు

చింతూరు: అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శనివారం డీఎఫ్‌వో సాయిబాబాకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి మాట్లాడుతూ మండలంలోని పలు రహదారుల నిర్మాణాలు నిలిచిపోవడంతో మారుమూల గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడతున్నారని వాపోయారు. స్థానిక కుయిగూరు వాగు నుంచి మండలంలోని ప్రజలు ఇసుక తోలుకునేందుకు అనుమతించాలని, ఎనిమిదేళ్లుగా తునికాకు కార్మికులకు రావాల్సిన బోనస్‌ను అందించాలని, ఈ ఏడాది తునికాకు ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ కాక అరుణకుమారి, పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, కారం సాయిబాబా, జయరాజు, సీతారామయ్య పాల్గొన్నారు.

రంపచోడవరంలో హాఫ్ మారథాన్


రంపచోడవరంలో ప్రారంభమైన మారథాన్

రంపచోడవరం: ఆరోగ్య సంరక్షణకు మారథాన్ ఎంతో ఉపయోగడపడుతుందని జిల్లా అగ్నిమాపక అధికారి పి. శ్రీనివాస్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రంపచోడవరం, చింతూరు పరిధిలో హాఫ్ మారథాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రంపచోడవరం అగ్నిమాపక కార్యాలయం వద్ద ప్రారంభమైన మారథాన్ పోక్సుపేట మీదుగా తిరిగి రంపచోడవరం చేరుకుంది. ఇందులో భాగంగా జిల్లా ముఖ్య అగ్నిమాపక అధికారి పేరూరి 43 కిలోమీటర్ల మేర పరుగు చేయగా , రంపచోడవం అగ్నిమాపక అధికారి పంపన శ్రీనివాస్, సిబ్బంది డీఎల్ నారాయణ, ఎంజీ సప్తగిరి, పీవీ సత్యనారాయణ, వెంకన్నదొరలు 21 కిలోమీటర్లు, ఆర్ వెంకన్న, బి. రామచంద్రరావు, జె. నాగేశ్వరరావు, కె. శంకరరావు 12 కిలోమీటర్ల మేర పరుగు తీసి అందరిలో ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి.. భార్యకు గాయాలు

కె.కోటపాడు : రోడ్డు ప్రమాదానికి గురై భర్త మరణించగా.. భార్య గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనమిది. జోగన్నపాలేనికి చెందిన భార్యాభర్తలు బండారు సన్యాసినాయుడు, రామలక్ష్మి బైక్‌పై విశాఖపట్నం బంధువుల ఇంటికి శనివారం బయలుదేరారు. బైక్‌పై చంద్రయ్యపేట వద్దకు చేరుకునే సమయానికి సబ్బవరం గుల్లేపల్లి నుండి కె.కోటపాడు వైపు అతివేగంతో వస్తున్న ఆటో సన్యాసినాయుడు, రామలక్ష్మి ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొంది. దీంతో భార్యాభర్తలు దూరంగా ఎగిరిపడ్డారు. ఘటనలో దంపతులకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో విశాఖపట్నంలో గల ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భర్త సన్యాసినాయుడు (44) మృతి చెందాడు. భార్య రామలక్ష్మి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాద ఘటనపై కె.కోటపాడు ఎస్‌ఐ ధనుంజయ్‌కు మృతుడు సన్యాసినాయుడు మేనల్లుడు భాస్కరరావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్‌ఐ విచారిస్తున్నారు.